దేశం సురక్షితంగా ఉండాలంటే

మరోసారి బీజేపీని గెలిపించాలి

● మల్కాజిగిరి ఎంపీ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ● పార్లమెంట్ నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం


కేపీహెచ్‌బీ కాలనీలో మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్


ఎల్బీనగర్‌లో మెట్రోరైల్‌లో ఈటల రాజేందర్

కూకట్‌పల్లి/ఓల్డుబోయినపల్లి/పేట్‌బషీరాబాద్/ వనస్థలిపురం/కొత్తపేట/మౌలాలి/మల్కాజిగిరి/అల్వాల్/నేరేడ్‌మెట్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): దేశ ప్రజల విశ్వాసం, సంస్కృతి సాంప్రదాయాలను కాపాడే బీజేపీకి మరోసారి అధికారం అందజేసేలా ప్రజలు సహకరించాలని బీజేపీ మల్కాజ్‌గిరి అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ కాలనీలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన పాల్గొన్నారు. బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో హస్మత్‌పేట్‌లో ఉన్న జిల్లా బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రైతు సంఘాల నాయకులు, కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. కొంపల్లి మున్సిపాలిటీలో, కొత్తపేట, వనస్థలిపురం, మౌలాలి, మల్కాజిగిరి అల్వాల్‌లో ఇంటింటికీ వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. నాగోల్ శుభం కన్వెన్షన్‌లో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి సమక్షంలో ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు చిన్నం నరేష్, శీలం గోపికి ఈటల రాజేందర్ బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాప్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో ఈటల మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.


ఎల్బీనగర్ నాయకులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఈటల రాజేందర్

అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి ఎంపీగా తెలంగాణ ఉద్యమకారుడు ఈటల రాజేందర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వనస్థలిపురం డివిజన్ హిల్‌కాలనీలోని 300 బూత్‌లో సామ రంగారెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఈటల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు నూతి శ్రీనివాస్, బద్దం రామ్‌రెడ్డి, మధుకర్ గౌడ్, రాజ్ కుమార్, బద్రి, రాజు తదితరులు పాల్గొన్నారు.


ఇందిరానగర్ బస్తీవాసులతో మాట్లాడుతున్న ఈటల రాజేందర్


యాప్రాల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఈటల రాజేందర్

రంజిత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి


మైలార్‌దేవుపల్లి డివిజన్ శ్రీరాంనగర్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డాక్టర్ రంజిత్‌రెడ్డి తనయుడు ఆర్యాన్‌రెడ్డి, తదితరులు

రాజేంద్రనగర్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డిని ఎంపీగా గెలిపిస్తే చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని తెలంగాణ రాష్ట్ర పాడిపరిశ్రమ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం మైలార్‌దేవుపల్లి డివిజన్ శ్రీరాంనగర్, నేతాజీనగర్, వెంకటేశ్వర కాలనీ, బుద్వేల్ రైల్వేస్టేషన్ బస్తీలలో రంజిత్‌రెడ్డి తనయుడు ఆర్యాన్‌రెడ్డితో పాటు పార్టీ నాయకులు సానెం శ్రీనివాస్‌గౌడ్, సామ ఇంద్రపాల్‌రెడ్డి, ఎస్.ధనుంజయ్ తదితరులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ అన్నివర్గాలను సమానంగా చూసే పార్టీ అని, పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమానికి పాటుపడే పార్టీ అన్న ఆయన, దేశంలో స్వేచ్ఛ సమానత్వం కావాలంటే హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మహ్మద్ ఖాలేద్, కవితారెడ్డి, గోపాల్, శ్రీనివాస్‌గుప్తా, బ్రహ్మాచారి, గోపాల్, నర్సింహ్మాయాదవ్, సతీష్, కిషోర్, సునీత, రాజిరెడ్డి పాల్గొన్నారు.

శివరాంపల్లిలో....

శివరాంపల్లి బస్తీ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ యాదవ్ ఆధ్వర్యంలో డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీకి ఓటేసి రంజిత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కోరని బాల్‌రాజ్, రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు బొక్క ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు కావాలంటే కాంగ్రెస్‌కు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఆస్తులను అమ్మి ప్రైవేటు పరం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం కావాలా... ప్రజల కోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీ కావాలా.. ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కె.ఎస్ దయానంద్, భరత్‌రెడ్డి, సాయి ముదిరాజ్, కోరని శ్యామ్, పెండ్యాల శ్రీధర్, సీహెచ్ అమర్నాథ్, కోరని నరేందర్, కోరని పాండు, పి.ఉమా మహేశ్వరీ, గుంటి ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

మీర్‌పేట్‌లో కాంగ్రెస్ నేతల ప్రచారం

సరూర్‌నగర్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ చేవెళ్ల ఎంఈపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మద్ధతుగా మంగళవారం మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని 10,11వ డివిజన్ల పరిధిలోని పలు కాలనీల్లో కాంగ్రెస్ మీర్‌పేట్ శాఖ అధ్యక్షుడు సామిడి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక ఓటర్లకు కరపత్రాలు పంచుతూ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ.. హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలింపిచాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కంచర్ల అమరేందర్‌రెడ్డి, డి.యాదిరెడ్డి, రవీందర్, సామిడి సాయిచరణ్‌రెడ్డి, అభిషేక్, రమణ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.


కేటీఆర్‌నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

రంజిత్‌రెడ్డికి మద్దతుగా కార్పొరేటర్ దొడ్ల ప్రచారం

హైదర్‌నగర్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా ఆల్విన్‌కాలనీ డివిజన్ కేటీఆర్‌నగర్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను కలిసి కరపత్రాలు అందించి హామీలు నెరవేరుస్తున్న కాంగ్రెస్‌కు ఓట్లువేసి రంజిత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, సీహెచ్ భాస్కర్, షౌకత్ అలీమున్నా, సయ్యద్, యాదగిరి, సంగమేష్, అగ్రవాసు, జనార్దన్, శ్రీనివాస్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

రంజిత్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: సీతారెడ్డి

చేవెళ్ల: ఎంపీ ఎన్నికలలో రంజిత్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని కాంగ్రెస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి సతిమణీ సీతారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆలూర్, వెంకన్నగూడ గ్రామాల్లో పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమసస్యలను పరిష్కరిస్తూ ఆపదలో ఉన్న వారికి నేను ఉన్నాని భరోసా ఇచ్చే ప్రజానేత రంజిత్‌రెడ్డి అని అన్నారు. చేవెళ్లలో కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటి పథకాలను ప్రజలకు చేరవేయాలన్నారు. చేవెళ్ల ఎంపీగా రంజిత్‌రెడ్డికి మరో అవకావం ఇవ్వాలని కోరారు.


ఆలూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న రంజిత్‌రెడ్డి సతిమణీ సీతారెడ్డి

కార్యక్రమంలో చేవెళ్ల ఇన్‌చార్జి పామెన భీంభరత్, సీనియర్ నాయకుడు సున్నపు వసంతం, డీసీసీ ఉపాధ్యక్షుడు బండారు ఆగిరెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనే ప్రతాప్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి పెంటయ్యగౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

లౌకిక రాజ్యం కోసం కాంగ్రెస్‌కు ఓటేయండి

మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి సునితా మహేందర్‌రెడ్డి


మాట్లాడుతున్న మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి సునితారెడ్డి, సీఎం సోదరుడు కొండల్‌రెడ్డి

ఎల్‌బీనగర్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): దేశంలో లౌకికరాజ్యం స్థాపించాలంటే కాంగ్రెస్‌కే ఓటేయాలని మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునితా మహేందర్‌రెడ్డి కోరారు. లింగోజిగూడ డివిజన్ పరిధిలోని మాధవరం శరినిటీలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆమె మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డి, రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, జీహెచ్‌ఎంసీ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి, టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, రామ్మోహన్‌గౌడ్, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, మాధవరం శరినిటీ అధ్యక్షుడు శశివర్ధన్‌రెడ్డి, ధనుంజయ, మోహనమ్మ తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. కొండల్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి మహిళలపై ఉన్న గౌరవంతోనే మల్కాజిగిరిలో పట్నం సునితారెడ్డిని అభ్యర్థిగా ప్రకటించి ఆమె గెలుపు కోసం కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్‌రెడ్డి, మెరుగు రమేష్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు గోపాల్, శ్రీధర్‌గౌడ్, ప్రవీణ్‌రెడ్డి, రోహిత్‌రెడ్డి, శ్రీనాథ్, నరేందర్, వెంకట్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, శివగౌడ్, ఆర్మీ శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి పలువురు నాయకులు

ఎల్‌బీనగర్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసిందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెనగారి లక్ష్మారెడ్డి అన్నారు. నియోజకవర్గం పరిధిలోని ఆర్‌కేపురం డివిజన్‌కు చెందిన పలువురు టీడీపీ, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కేఎల్ఆర్, టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ జహంగీర్, బీఆర్ఎస్ నాయకుడు దుబ్బాక శేఖర్, టీడీపీ మాజీ అధ్యక్షుడు కోస్గి శంకర్, పొన్నాల తిరుమల్, వెంకటేష్‌గౌడ్, అల్వాల రవికుమార్, ఎస్‌కే పాషా, డకియార్ నాయక్, పటేల్, షఫీ తదితరులు కాంగ్రెస్‌లో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పున్న గణేష్ నేత, పిట్టా హరినాథ్‌రెడ్డి, రమేష్‌నేత, గట్ల రవీంద్ర, యాదమ్మ, లింగస్వామిగౌడ్, పగడాల ఎల్లయ్య, శైలజారెడ్డి, సంతోషి పాల్గొన్నారు.

టెన్త్ ఫలితాల్లో బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ సత్తా

హైదరాబాద్‌సిటీ, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): నగరంలోని దిల్‌సుఖ్‌నగర్ బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ విద్యార్థులు మంగళవారం విడుదలైన టెన్త్ ఫలితాల్లో సత్తా చాటారు. తమ పాఠశాల నుంచి ఈ ఏడాది 1,690మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలకు హాజరు కాగా, 98శాతం మంది ఉత్తీర్ణులయ్యారని డైరెక్టర్ ప్రసాద్‌రావు తెలిపారు. తాజా ఫలితాల్లో 123 మంది 10/10 జీపీఏ సాధించగా, 586 మందికి ఏ గ్రేడ్, 512 మందికి ఏ2 గ్రేడ్ లభించిందని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులందరికీ ఛైర్మన్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి శుభాకాంక్షలు తెలిపారని వెల్లడించారు.

డీఆర్‌డీఎల్‌లో ఇండస్ట్రీ పార్ట్‌నర్స్ అసోసియేట్స్ మీట్


మాట్లాడుతున్న విశిష్ఠ శాస్త్రవేత్త జీఏ శ్రీనివాసమూర్తి

అల్వాల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): కంచన్‌బాగ్‌లోని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ లాబోరేటరీ(డీఆర్‌డీఎల్)లో మంగళవారం ఇండస్ట్రీ పార్ట్‌నర్స్ అండ్ అసోసియేట్స్ మీట్ దీపం-2 (2024)ను నిర్వహించారు. స్మార్ట్ మెటీరియల్స్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ సిస్టమ్స్, అడ్వాన్స్‌డ్ ప్రొపల్షన్ సిస్టమ్స్‌తో పాటు క్షిపణి వ్యవస్థల అభివృద్ధి టెక్నాలజీపై ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు చర్చించారు. డీఆర్‌డీఎల్ డైరెక్టర్ విశిష్ఠ శాస్త్రవేత్త జీఏ శ్రీనివాసమూర్తి ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. 'ఆత్మ-నిర్భర్'లో భాగంగా 'వికసిత్ భారత్' వైపు పయనించేందుకు స్వదేశీ పరిజ్ఞానంతో క్షిపణి వ్యవస్థల రూపకల్పనతోపాటు అభివృద్ధి, తయారీలో ప్రయోగశాలతో చేతులు కలపాలని పరిశ్రమ భాగస్వాములను కోరారు. 70కి పైగా ఉన్న వివిధ ఎంఎస్ఎంఈల నుంచి 200 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. కార్యక్రమంలో గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ బీవీఎన్ చార్యులు, శాస్త్రవేత్తలు ఆర్.కృష్ణమూర్తి, జేవీఆర్ సాగర్, కృష్ణమోహన్, శ్రీనివాస్‌రావు, పాల్గొన్నారు.

మీర్‌పేట్ త్రివేణినగర్‌లో వీధికుక్కల స్వైర విహారం



వీధి కుక్కల దాడిలో గాయాలపాలైన చిన్నారి, వృద్ధుడు

సరూర్‌నగర్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): మీర్‌పేట్ కార్పొరేషన్ 14వ డివిజన్‌లోని త్రివేణినగర్‌లో మంగళవారం వీధి కుక్కలు స్వైర విహారం చేశాయి. నాలుగైదు కుక్కలు గుంపులుగా కాలనీలో తిరుగుతూ స్థానికులను భయభ్రాంతులకు గురి చేశాయి. అడ్డొచ్చిన వారిపై విరుచుకుపడి ఎక్కడబడితే అక్కడ గాట్లు పెట్టాయి. ఇద్దరు వృద్ధులు, నలుగురు చిన్నారులు సహా మొత్తం 14 మందిపై కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ ముత్తంగి కరుణానిధి బాధితులను పరామర్శించి, చికిత్స నిమిత్తం వారిని నారాయణగూడలోని ఐపీఎంకు పంపించారు. అనంతరం కుక్కల బెడద విషయమై మునిసిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. తాము గత కొన్నాళ్లుగా ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడంలేదని, వారి నిర్లక్ష్యం వల్లనే మంగళవారం ఈ సంఘటన చోటు చేసుకున్నదని ఆయన ఆరోపించారు. మునిసిపల్ కమిషనర్‌గానీ, ఇతర అధికారులుగానీ ఏ మాత్రం స్పందించడంలేదని ఆయన వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

రాగిడిని భారీ మెజారిటీతో గెలిపిస్తాం


కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి


ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కార్యకర్తల సమావేశంలో రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): రానున్న లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉన్న రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కార్యకర్తలకు సూచించారు. మంగళవారం ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లోని మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు నివాసంలో కార్యకర్తలతో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి బీఆర్ఎస్‌కు ఓటేసే విధంగా కృషిచేసినట్లయితే రాగిడి గెలుపు సులభం అవుతుందని సూచించారు. కార్యక్రమంలో జవహర్‌నగర్ కార్పొరేటర్ మురుగేష్, జేఏసీ నేత పుల్ల వెంకన్న, రావుల అంజయ్య, చిన్నాయాదవ్, నవీన్‌యాదవ్ పాల్గొన్నారు.

రాగిడి గెలుపు ఖాయం : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఏఎస్‌రావునగర్: మల్కాజిగిరి ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ శ్రీనగర్ కాలనీ, పరిమళనగర్, సుబ్రహ్మణ్యనగర్, మార్కండేయనగర్, పల్లెప్యారడైజ్, పల్లె ఎన్‌క్లేవ్‌లలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషా సోమశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

హబ్సిగూడలో ప్రచారం...

రామంతాపూర్: హబ్సిగూడ వీధి నెంబర్ - 8లో వివిధ కాలనీలు, బస్తీలలో బీఆర్ఎస్ నాయకులు పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుపై ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సమన్వయ కమిటీ ఛైర్మన్ పి.ప్రభాకర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ కైలాష్‌పతిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో తెలంగాణ గళం విప్పాలంటే కారు గుర్తుకే ఓటేయాలి


సీనియర్ సిటిజన్స్, మహిళా సంఘం ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

ఎల్‌బీనగర్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): పార్లమెంట్‌లో తెలంగాణ గళం విప్పాలంటే కారు గుర్తుకే ఓటు వేయాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కోరారు. సరూర్‌నగర్ డివిజన్‌లోని హుడా కాంప్లెక్స్‌లో సీనియర్ సిటీజన్స్, మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో సబితా ఇంద్రారెడ్డి మాట్లాడారు. తెలంగాణ ఎదుర్కొంటున్న సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావించాలంటే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలవాల్సిన అవసరం ఉందన్నారు. చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో సరూర్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బోయిని మహేందర్‌యాదవ్, మాజీ అధ్యక్షుడు ఇంటూరి అంకిరెడ్డి, యువజన విభాగం మాజీ అధ్యక్షుడు లోకసాని కొండల్ రెడ్డి, రిషి, సుధాగౌడ్, ధ్యానాంజనేయస్వామి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుడు రాజేష్‌గౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపుతోనే 'భువనగిరి' అభివృద్ధి: కిరణ్‌కుమార్‌రెడ్డి

హయత్‌నగర్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూర్‌లో ఎన్నికల ప్రచార సభను నిర్వహించారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర రోడ్డు డవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రాంరెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తనను ఎంపీగా గెలిపిస్తే భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తానని అన్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ అవినీతి బీఆర్ఎస్‌కు కాలం చెల్లిందని అన్నారు. ప్రజల కోసం ఏర్పడిన కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గం ప్రజలు అండగా ఉండాలన్నారు. కౌన్సిలర్లు వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి, కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, సునీల్, రవీందర్‌రెడ్డి, దర్శన్, నాయకులు పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారం కేసులో తండ్రికి జీవితఖైదు

రంగారెడ్డి కోర్టులు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): కన్న కూతురిపై అత్యాచారానికి ఒడిగట్టిన తండ్రికి జీవితఖైదుతోపాటు రూ.82వేల జరిమానా, నష్టపరిహారంగా రూ.15 లక్షలు చెల్లించాలని అత్యాచారం, పోక్సో కోర్టు న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రత్యేక పీపీ సునీత బర్ల కథనం ప్రకారం.. మీర్‌పేట్‌కు చెందిన తండ్రి మైనర్ అయిన తన కన్న కూతురిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు 2022 డిసెంబర్ 28న కేసు నమోదు చేసిన పోలీసులు సాక్ష్యాధారాలు సేకరించి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన అత్యాచారం, పోక్సో కోర్టు న్యాయమూర్తి పద్మావతి నిందితుడికి శిక్ష విధించారు.

మీర్‌పేట్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు షాక్..!

● కమలం గూటికి ఏడుగురు కార్పొరేటర్లు ● ఓ కోఆప్షన్ సభ్యురాలు సైతం


విశ్వేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరిన మీర్‌పేట్ కార్పొరేటర్లు

సరూర్‌నగర్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ కార్పొరేషన్‌లో అధికార కాంగ్రెస్‌తోపాటు బీఆర్ఎస్‌కు సైతం గట్టి షాక్ తగిలింది. ఆ రెండు పార్టీలకు చెందిన ఏడుగురు కార్పొరేటర్లు, ఓ కోఆప్షన్ సభ్యురాలు కమలం గూటికి చేరారు. ఈ మేరకు మంగళవారం ఉదయం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములుయాదవ్, పార్టీ మీర్‌పేట్ శాఖ అధ్యక్షుడు పెండ్యాల నర్సింహ, మహిళా మోర్చా అధ్యక్షురాలు నీలారవినాయక్ ఆధ్వర్యంలో.. చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. కాంగ్రెస్ కార్పొరేటర్లు వేముల నర్సింహ, యెడ్ల మల్లేశ్‌ముదిరాజ్, జిల్లెల అరుణాప్రభాకర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యురాలు వేముల ఎల్లమ్మ, బీఆర్ఎస్ కార్పొరేటర్లు కొంతం విజయలక్ష్మీరాజు, ధరమ్‌కార్ జ్యోతీకిషోర్, ఇంద్రావత్ రవినాయక్, కొంద్రు గౌరీశంకర్ బీజేపీలో చేరిన వారిలో ఉన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఏర్పాటైతేనే దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఇండియా కూటమిలో ప్రధాని అభ్యర్థి ఎవరో కూడా చెప్పలేని పరిస్థితి ఉన్నదని, మోదీ మరోసారి ప్రధాని కావాలంటే బీజేపీ గెలవాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొలన్ శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ కార్పొరేటర్


కాంగ్రెస్‌లో చేరిన మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు

చంపాపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): చంపాపేట మాజీ కౌన్సిలర్, లింగోజిగూడ మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముద్రబోయిన శ్రీనివాసరావు సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. శ్రీనివాసరావుకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు పార్టీలో చేరిన వారిలో ప్రవీణ్, భాను, సురేష్, పవన్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, జీహెచ్‌ఎంసీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి, టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, ఎల్‌బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవస్థానం ఛైర్మన్ నల్ల రఘుమారెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి, నాయకులు అమరవాది లక్ష్మీనారాయణ, తులసి శ్రీనివాస్, బిల్లకంటి కిరణ్‌కుమార్‌గుప్తా, జైపాల్‌రెడ్డి, రవిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

సైకాలజిస్ట్ నందకిషోర్‌కు ఉగాది ప్రతిభ పురస్కారం

వనస్థలిపురం, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): సమాజసేవకు తన వంతు కృషి చేస్తున్న ఆల్ ఈజ్ వెల్ ఫౌండేషన్ అధ్యక్షులు, సైకాలజిస్ట్ నందకిషోర్ సేవలు అభినందనీయమని ప్రొఫెసర్ విశ్వనాథం అన్నారు. స్పందన ఈడ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వనస్థలిపురానికి చెందిన నందకిషోర్‌కు సంస్థ నిర్వాహకులు ప్రొఫెసర్ విశ్వనాథం ఉగాది ప్రతిభ పురస్కారం-2024ను అందజేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ విశ్వనాథం మాట్లాడుతూ సమాజంలోని అణగారినవర్గాల అభ్యున్నతికి నందకిషోర్ చేస్తున్న కృషి హర్షనీయమన్నారు. కార్యక్రమంలో స్పందన ఈడ ఇంటర్నేషనల ఫౌండేషన్ అధ్యక్షులు సామ్యూల్‌రెడ్డి, ఆకుళ్ల రాఘవేందర్‌రావు, సైకాలజిస్ట్ గీత తదితరుల పాల్గొన్నారు.

పీవో, ఏపీవోలకు పోలింగ్ విధులపై శిక్షణ

చాదర్‌ఘాట్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే మలక్‌పేట అసెంబ్లీ నియోజకవర్గంలో మే 13న పోలింగ్ విధులను నిర్వహించనున్న పీవో, ఏపీవోలకు మంగళవారం మలక్‌పేట ముంతాజ్ కళాశాలలో శిక్షణ ఇచ్చారు. కలెక్టర్, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్‌అధికారి అనుదీప్ దురిశెట్టి శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. పోలింగ్ విధుల నిర్వహణపై పలు సూచనలు చేశారు. పీవోలు, ఏపీవోలు పోలింగ్ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఆర్‌వో ఆదేశించారు.ఏఆర్‌వో రాజేశ్‌కుమార్, నోడల్ అధికారి యుగేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మలక్‌పేటలో పోలింగ్ విధులు నిర్వహించనున్న మిగతా పీవోలు, ఏపీవోలకు బుధవారం శిక్షణ ఇస్తామని నోడల్ అధికారి యుగేందర్‌రెడ్డి తెలిపారు.

రూ.4 లక్షలతో పెట్రోల్‌బంకు హెడ్ క్యాషియర్ పరార్

కొత్తపేట, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): నాగోల్ పీఎస్ పరిధిలోని సాయినగర్‌లో గల కైలాస్ ఫిల్లింగ్ స్టేషన్/పెట్రోల్ బంకులో పనిచేసే హెడ్ క్యాషియర్ రూ4 లక్షలతో ఉడాయించాడు. ఎఫ్‌ఐఆర్ నమోదైనా కేసు వివరాలు చెప్పడానికి నాగోల్ ఎస్ఐ మధు నిరాకరించారు. కైలాస్ ఫిల్లింగ్ స్టేషన్ మేనేజర్ యుధిష్టర్ రెడ్డి కథనం ప్రకారం... కరీంనగర్‌కు చెందిన సతీష్ 6 సంవత్సరాలుగా కైలాస్ ఫిల్లింగ్ స్టేషన్‌లో హెడ్ క్యాషియర్. మరో క్యాషియర్ వీరేష్ సెలవుపై వెళ్లాడు. ఏప్రిల్ 27, 28 శనివారం, ఆదివారం బ్యాంకులకు సెలవు. ఏప్రిల్ 28 మధ్యరాత్రి దాటిన తర్వాత సతీష్ డబ్బు పెట్రోల్ బంకు కార్యాలయంలో భద్రపరిచానని వీరేష్‌కు ఫోన్‌చేసి చెప్పి తాళం చెవులు కార్యాలయంలో వదిలేసి వెళ్లాడు. 29వ తేదీన ఉదయం మేనేజర్, వీరేష్ కార్యాలయంలో డబ్బును లెక్కిస్తే ఉండాల్సిన రూ.8 లక్షల్లో రూ.4 లక్షల పైగా డబ్బు తక్కువగా ఉందని తేలింది.